సాక్షి
అనంతపురం
ఆదివారం । 26 । నవంబర్ । 2023



బాలిక భవితకు భరోసా

చిత్రహింసలకు గురైన మైనారిటీ బాలిక భవిష్యత్తుకు స్టేట్ మైనారిటీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహమ్మద్‌ఖాన్ భరోసా కల్పించారు. 8లో



టమాట కిలో రూ.28

కక్కలపల్లి మండీలో శనివారం కిలో టమాట గరిష్ట ధర రూ.28 పలికింది. కనిష్టం రూ.10, సరాసరి రూ.18 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
33.8°/21.6°

జిల్లా అంతటా శనివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసింది. ఉదయం చలి కొనసాగింది.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అనంతపురం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9346917084 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రాయదుర్గం	రూ. 630/-	గుంతకల్	రూ. 785/-
కళ్యాణదుర్గం	రూ. 475/-	ఉరవకొండ	రూ. 730/-
సింగనమల	రూ. 845/-	రాప్తాడు	రూ. 700/-
అనంతపురము అర్బన్	రూ. 790/-	తాడిపత్రి	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

26-11-2023
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

న్యూస్‌రీల్

ఎస్కేయూ అభివృద్ధికి కృషి



బాధ్యతలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ వీసీ చింతా సుధాకర్

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్కేయూ) అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ చింతా సుధాకర్ అన్నారు. శనివారం ఆయన ఇన్‌చార్జ్ వీసీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు, బోధనేతర ఉద్యోగులు, విద్యార్థులు, స్కాలర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇన్‌చార్జ్ వీసీ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.కృష్ణకుమారి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం



అనంతపురం మెడికల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ భ్రమరాంబదేవి తెలిపారు. జిల్లాలో మొత్తం 540 ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించామని, స్పెషలిస్టు వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు 2,05,779 మందికి ఓపీ సేవలందించారని పేర్కొన్నారు. వారిలో వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న 3,652 మందిని మెరుగైన వైద్యానికి రెఫర్ చేయగా.. అందులో 2,794 మందికి ప్రభుత్వ సర్వజనాస్పత్రి, ఏరియా, నెట్ వర్క్ ఆస్పత్రుల్లో వైద్యం అందించామని వెల్లడించారు. వైద్య శిబిరాల్లో 4,915 మంది షుగర్, 8,850 మంది బీపీతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించామన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు కింద 27,207 మందికి కంటి స్క్రీనింగ్ చేయగా.. అందులో 880 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామని వివరించారు. 275 మందిని కంటి శుక్లం శస్త్రచికిత్సలకు సిఫార్సు చేశామని పేర్కొన్నారు. 38 టీబీ కేసులు, 408 మంది లెప్రసీ కేసులకు వైద్యం అందించినట్లు తెలిపారు. ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, స్టాఫ్‌నర్సులు, సీహెచ్‌ఓ/ఎంఎల్‌హెచ్‌పీ, వైద్యులు, స్పెషలిస్టు వైద్యులు, ప్రోగ్రాం ఆఫీసర్లుతో పాటు మున్సిపల్, తదితర విభాగాల అధికారులందరి సమష్టి కృషితోనే ఆరోగ్య సురక్ష విజయవంతమైందని అభినందించారు.

జేఎన్‌టీయూలో పదోన్నతులు



పదోన్నతి పొందిన వారితో జేఎన్‌టీయూ వీసీ జింకా రంగజనార్దన

అనంతపురం: జేఎన్‌టీయూ అనంతపురంలో కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం (సీఏఎస్) కింద పదోన్నతులు కల్పించారు. వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి. శశిధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ కే. మాధవి (సీఎస్ఈ), డాక్టర్ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (ఈసీఈ), డాక్టర్ ఆర్.రాజశేఖర్ (సీఎస్ఈ), డాక్టర్ బి.లలిత (సీఎస్ఈ) అసోసియేట్ నుంచి ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. అలాగే డాక్టర్ ఎస్.అరుణా మస్తాని (ఈసీఈ), డాక్టర్ ఎస్.తాజ్ మహబూబ్ (ఈసీఈ), డాక్టర్ ఎ.దామోదర్‌రెడ్డి (మెకానికల్), డాక్టర్ ఎస్.రాధాకృష్ణ (సీఎస్ఈ), డాక్టర్ జి.మమత (ఈసీఈ), డాక్టర్ అరుణ (బయో టెక్నాలజీ), డాక్టర్ కె.అపర్ణ (ఈసీఈ), డాక్టర్ ఎస్.జబ్రున్నీసా (డిప్యూటీ లైబ్రేరియన్)కు అసిస్టెంట్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా వీరిని వీసీ జింకా రంగజనార్దన, రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్ అభినందించారు.

రైతులకు పట్టాభిషేకం!

- మూడు కేటగిరీల్లో భూయాజమాన్య హక్కులు
- జిల్లాలో 75 వేలమందికి పైగా రైతులకు ప్రయోజనం
- త్వరలోనే పంపిణీకి ఏర్పాట్లు

భూ పంపిణీ ఇలా..

రెవెన్యూ డివిజన్	లబ్ధిదారులు	ఎకరాలు
అనంతపురం	363	520.08
గుంతకల్లు	586	713.17
కళ్యాణదుర్గం	341	526.40
మొత్తం	1,290	1,759.65

భూ పంపిణీ ద్వారా లబ్ధి..

కేటగిరీ	లబ్ధిదారులు	ఎకరాలు
ఎస్సీ	353	396.46
ఎస్టీ	42	63.63
బీసీ	789	1,125.10
మైనార్టీ	14	17.57
ఇతరులు	92	156.89
మొత్తం	1,290	1,759.65



అనంతపురం అర్బన్: రైతులకు జగన్ సర్కారు అండగా నిలుస్తోంది. రెండు దశాబ్దాల కిందట అసైన్డ్ పట్టా పొందిన రైతులతో పాటు భూ కొనుగోలు పథకం (ఎల్‌పీఎస్) కింద లబ్ధి పొందిన ఎస్సీలకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు, ప్రభుత్వ భూమిని అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న వారికి అసైన్డ్ పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఈ మూడు కేటగిరీల్లో జిల్లా వ్యాప్తంగా 75వేల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది.

భూ పంపిణీ కింద ...

జిల్లాలో 1,290 మంది రైతులు 1,759.65 ఎకరాల ప్రభుత్వ భూమిని అనేక ఏళ్లుగా సాగు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. భూములను అనుభవిస్తున్నప్పటికీ వీటిపై ఎలాంటి హక్కూ లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు. ఈ క్రమంలో వీరందరికీ భూ పంపిణీ పథకం కింద అసైన్మెంట్ పట్టా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భూ పంపిణీకి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చేలోగా లబ్ధిదారుల సంఖ్య మరికొంత పెరగవచ్చని అధికారవర్గాలు తెలిపాయి.

ఎల్‌పీఎస్ కింద 1902 మంది ఎస్సీలకు లబ్ధి

భూ కొనుగోలు పథకం (ఎల్‌పీఎస్) కింద ఇప్పటి వరకు జిల్లాలో 1,902 మంది ఎస్సీ రైతులకు 3,257.69 ఎకరాలు పంపిణీ చేశారు. వీరందరికీ భూములపై యాజమాన్య హక్కులను కల్పించనున్నారు.

అసైనీలకు యాజమాన్య హక్కు

ప్రభుత్వ భూమిని అసైన్మెంట్ ద్వారా పట్టా పొంది 20 ఏళ్లు దాటిన వారికి ఆ భూమిపై యాజమాన్య హక్కును ప్రభుత్వం కల్పించనుంది. జిల్లా వ్యాప్తంగా 20 ఏళ్ల క్రితం అసైన్మెంట్ పట్టా పొందిన రైతులు 78,040 మంది ఉన్నారు. వీరు 2,22,902.05 ఎకరాలు పొందారు. వీరిలో పట్టా పొందిన అసైనీలు 28,115 మంది వద్ద 75,828 ఎకరాలు, అసైనీ వారసులు 44,156 మంది వద్ద 1,33,425.42 ఎకరాలు ఉంది. అసైన్మెంట్ పట్టా పొంది భూమిని సాగు చేసుకుంటున్న అసైనీలకు, వారి వారసులకు యాజమాన్య హక్కును ప్రభుత్వం కల్పించనుంది. ఇక అసైన్‌మెంట్ పొందిన రైతులు కొందరు భూమిని ఇతరులకు విక్రయించారు. ఇలా 5,769 మంది థర్డ్ పార్టీ వ్యక్తుల వద్ద 13,648.63 ఎకరాలు ఉంది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు.

అనుమతి రాగానే పంపిణీ



భూ పంపిణీ పథకం కింద కేటగిరీ వారీగా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతోంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అసైన్మెంట్ చేస్తూ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేస్తాం. అదే విధంగా 20 ఏళ్ల క్రితం అసైన్మెంట్ పట్టా పొందిన వారికి ప్రస్తుతం సాగులో ఉన్న అసైనీలు, వారి వారసుల జాబితా తయారయ్యింది. ఇదే క్రమంలో భూ కొనుగోలు పథకం ద్వారా లబ్ధిపొందిన ఎస్సీ రైతుల జాబితా సిద్ధమయ్యింది. ప్రభుత్వం అనుమతిచ్చిన వెంటనే వీరందరికీ యాజమాన్య హక్కు కల్పిస్తాం.

– కేతన్‌గార్గ్, జాయింట్ కలెక్టర్

యాజమాన్య హక్కు పొందనున్న ఎల్‌పీఎస్ ఎస్సీ లబ్ధిదారులు

రెవెన్యూ డివిజన్	లబ్ధిదారులు	ఎకరాలు
అనంతపురం	818	1,398.05
గుంతకల్లు	737	1,287.58
కళ్యాణదుర్గం	347	572.06
మొత్తం	1,902	3,257.69

యాజమాన్య హక్కు పొందనున్న అసైనీలు

రెవెన్యూ డివిజన్	అసైనీలు/ వారసులు	వారి వద్ద ఉన్న భూమి (ఎకరాల్లో)
అనంతపురం	21,525	49,231.14
గుంతకల్లు	16,444	37,558.45
కళ్యాణదుర్గం	34,302	1,22,463.83
మొత్తం	72,271	2,09,253.42

ఇళ్ల నిర్మాణ లక్ష్యం పూర్తవ్వాలి



అనంతపురం అర్బన్: ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమి అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం అంశంపై కలెక్టర్ శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి హౌసింగ్ పీడీ నరసింహారెడ్డి, ఈఈలు, డీఈలు, ఏఈలు, మునిసిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నవంబరు నెల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కేటాయించిన లక్ష్యాన్ని నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో అన్ని ప్రాంతాలకూ అవసరమైన మేర ఇసుక సరఫరా అవుతుందని, నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. లేఅవుట్‌లలో అధికారుల పర్యటించి ఇళ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆప్షన్-1, 2 లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకునేలా కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బంది ఉంటే రుణం మంజూరుకు డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మెగా గృహప్రవేశాలు నిర్వహించాలి

జిల్లాలో డిసెంబరు 1 నుంచి 2024 జనవరి 31 వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి మెగా గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం పునాది స్థాయిలో 14,372 ఇళ్లు, పైకప్పుస్థాయిలో 3,577 ఇళ్లు ఉన్నాయన్నారు. వీటిని జనవరి నెలాఖరుకు పూర్తి చేసి మెగా గృహప్రవేశాల కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

జీజీహెచ్, జీఎంసీలో పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం మెడికల్: అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ), సర్వజనాస్పత్రి (జీజీహెచ్)లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వ వైద్య కళాశాల శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తును అనంతపురం వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ నెల 27 నుంచి డిసెంబర్ 4వ తేదీలోపు దరఖాస్తులను ప్రభుత్వ వైద్య కళాశాలలో అందజేయాలని సూచించారు.

లక్ష్యంతో చదివితే బంగారు భవిత

- ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న అంబటి రాయుడు, ఆలూరి సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులు లక్ష్యంతో చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు పేర్కొన్నారు. శనివారం రోటరీపురంలోని ఎస్ఆర్ఐటీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే 'ప్రభవ-2023' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రం బుక్కరాయసముద్రంలోని ముసలమ్మ కట్ట వద్ద అంబటి రాయుడు, ఏపీ ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరి సాంబశివారెడ్డి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడి నుంచి వైఎస్సార్‌సీపీ యువనేత ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐటీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి 'ఫ్రెషర్స్ డే' ప్రారంభించారు. ముఖ్య అతిథి అంబటి రాయుడు మాట్లాడుతూ అరచేతిలో లభించే టెక్నాలజీని విద్యార్థులు చదువుల కోసం ఉపయోగించుకుని కెరీర్‌పై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. 2019 వరకు 11 మెడికల్ కళాశాలలు ఉంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ నాలుగున్నరేళ్లలో 17 మెడికల్ కళాశాలలను కొత్తగా తీసుకొచ్చారన్నారు. గతంలో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థుల ఫీజు రూ.50 వేలు ఉంటే రూ.35 వేల వరకు మాత్రమే సాయం అందేదన్నారు. ప్రస్తుతం జగనన్న విద్యా దీవెన పథకం కింద ఎంత ఫీజు ఉంటే అంత రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారన్నారు. జగనన్న వసతి దీవెన పథకం కింద మరో రూ.20వేల దాకా సాయం అందుతోందన్నారు. పేదింటి పిల్లలకు ఉన్నత విద్యను ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించారన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టనష్టాలు ఉంటాయని, అంతమాత్రాన కుంగిపోరాదని అన్నారు. తాను కూడా క్రికెటర్‌గా రాణించడానికి ఎంతో కష్టపడ్డానని గుర్తు చేశారు. నచ్చిన రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, ప్రణాళికాబద్ధంగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.

మంచికి పట్టం కట్టండి

రాష్ట్ర విభజనతో ఏపీకి చాలా అన్యాయం జరిగిందని, అభివృద్ధి ఫలాలు దక్కకుండా చేశారని అంబటి రాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధికి కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తోటి వారికి సహాయపడే గుణం యువత అలవరచుకోవాలన్నారు. యువత తమ విలువైన ఓటుతో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎంసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత ఆలూరి రమణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ట్రెనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రంజిత్‌రెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బెదిరింపు కేసులో మరో ముగ్గురు అరెస్ట్



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకటరామిరెడ్డి

గుత్తి: తుపాకీతో బెదిరించి డబ్బు వసూలు చేసిన కేసులో మరో ముగ్గురు నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి నుంచి ఒక తుపాకీ, మ్యాగజీన్, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు వివరాలను గుత్తి పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకటరామిరెడ్డి మీడియాకు వెల్లడించారు. నంద్యాల జిల్లా ప్యాపిలికి చెందిన తొండపాటి సుధాకర్‌తో గుత్తి మండలం తురకపల్లికి చెందిన జయకృష్ణారెడ్డి, పి.ఎర్రగుడికి చెందిన ప్రశాంత్ నాయుడుతో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. ఈ నెల 1న బాట సుంకులమ్మ దేవాలయ సమీపంలో నడుచుకుంటూ వెళుతున్న సుధాకర్ వద్దకు ప్రశాంత్‌నాయుడు, జయకృష్ణారెడ్డి బైక్‌పై వచ్చారు. తుపాకీ చూపి చంపుతామని బెదిరించి సుధాకర్ వద్ద ఉన్న రూ.11,500 లాక్కెళ్లారు. తర్వాత తర్వాత కొన్ని రోజులకు ప్రశాంత్‌నాయుడు.. సుధాకర్‌కు ఫోన్ చేసి మిగతా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఇవ్వకపోతే తుపాకీతో కాల్చి చంపుతానని హెచ్చరించాడు. దీంతో బాధితుడు ఈ నెల 22న గుత్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుల్లో ప్రశాంత్ నాయుడు, రామ్మోహన్‌రెడ్డిలను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. ఈ కేసులో ప్రశాంత్ నాయుడు, రామ్మోహన్‌రెడ్డి, జయకృష్ణారెడ్డితో పాటు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సురేంద్ర పాశ్వాన్, శ్యాంసింగ్, మరో వ్యక్తి ప్రమేయం ఉన్నట్లు నిర్ధారణయింది. పరారీలో ఉన్న నిందితులు జయకృష్ణారెడ్డి, జార్ఖండ్ వాసులు సురేంద్ర పాశ్వాన్, శ్యాంసింగ్‌ను యాడికి మండలం రాయల చెరువు వద్ద గుత్తి పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి ఒక తుపాకీ, మ్యాగజీన్, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. జార్ఖండ్‌కు చెందిన మరో కీలక వ్యక్తిని అరెస్టు చేయాల్సి ఉందని సీఐ తెలిపారు.

కేజీబీవీ, మోడల్ ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజు జమ

అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లాలోని 32 కేజీబీవీలు, 15 మోడల్ స్కూళ్లలో చదువుతున్న ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తం ఆయా స్కూళ్ల బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. కేజీబీవీల్లో 963 మంది సీనియర్, 751 మంది జూనియర్ ఇంటర్ విద్యార్థినులు, మోడల్ స్కూళ్లలో 359 మంది సీనియర్, 314 జూనియర్ ఇంటర్ విద్యార్థులకు సంబంధించి మొత్తం రూ.16,34,250 మొత్తాన్ని స్కూళ్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు సమగ్ర శిక్ష ఏపీసీ జూలుకుంట వరప్రసాదరావు తెలిపారు. పరీక్ష ఫీజును ఈ నెల 27లోగా చెల్లించాలన్నారు.

GROUP-I,II
సచివాలయ ఉద్యోగాలు

జగనన్నతోనే సామాజిక సాధికారత సాధ్యం

- రేపు తాడిపత్రిలో సామాజిక సాధికార యాత్ర
- విజయవంతం చేయాలని కోరిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రి: ముఖ్యమంత్రి జగనన్నతోనే సామాజిక సాధికారత సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 27న తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. యాత్రను జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. అన్ని సామాజిక వర్గాలకూ పెద్దపీట వేసి, సముచిత స్థానాన్ని కల్పించి, గౌరవప్రదంగా నిలబెట్టిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జగనన్నతోనే సామాజిక న్యాయం, గ్రామ స్వరాజ్యం సిద్ధించిన విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బస్సుయాత్ర రోజున ర్యాలీ నిర్వహించిన అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ సమీపంలోని వద్ది వెరైటీ హాల్ వద్ద బహిరంగ సభ ఉంటుందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరై సామాజిక సాధికారత గురించి, జరిగిన మేలును ప్రజలకు వివరిస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.



పెద్దకర్మ

జననం: 27-03-1947
మరణం: 16-11-2023
26-11-2023

క్లుప్తంగా

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్


పరిచయం చేసుకుంటున్న సీఐ తిమ్మయ్య

ఉరవకొండ: క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడలూ అభ్యసించాలని ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎస్కే ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఓపెన్ బాస్కెట్‌బాల్ టోర్నీ శనివారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ తిమ్మయ్య హాజరయ్యారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని క్రీడాకారులకు సూచించారు. సీనియర్ టెబుల్ టెన్నిస్ కోచ్ ఎర్రిస్వామి, సెపక్‌తక్రా జిల్లా సంఘం ప్రెసిడెంట్ షాహిన్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రసాదరెడ్డి, ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాషా, బాస్కెట్ బాల్ కోచ్‌లు ఖలందర్, సిరాజ్, బషీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా, పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి మొత్తం 50 జట్లు తలపడుతున్నాయి.

బాలిక భవితకు భరోసా

- ఏపీ స్టేట్ మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహమ్మద్ ఖాన్


బాధిత బాలిక తల్లితో మాట్లాడుతున్న డాక్టర్ ఇక్బాల్ అహమ్మద్ ఖాన్

అనంతపురం కార్పొరేషన్: గృహ నిర్బంధం, చిత్రహింసలకు గురైన మైనారిటీ బాలిక ఉజ్వల భవిష్యత్తుకు పూర్తి సహకారం అందిస్తామని ఏపీ స్టేట్ మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను శనివారం ఆయన పరామర్శించారు. ఘటనపై బాధిత బాలిక, ఆమె తల్లితో ఆరా తీశారు. జరిగిన దారుణంపై భయపడాల్సిన పనిలేదన్నారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం బాలిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యకళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వైద్యనాథ్‌తో ఆరా తీశారు. మొదట్లో పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా.. ఇప్పుడిప్పుడే బాలిక కోలుకుంటోందన్నారు.

ఘటన దురదృష్టకరం

సర్వజనాస్పత్రిలో మీడియాతో డాక్టర్ ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. బాలికపై జరిగిన ఘటన చాలా దురదృష్టకరమన్నారు. దీనిపై జిల్లా పోలీసు శాఖ సకాలంలో స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. తదుపరి చర్యలకు సంబంధించి మైనారిటీ కమిషన్ నుంచి ఆదేశాలిస్తామన్నారు. వైద్యుల సూచన మేరకు బాలికను విశాఖ,లేదా బెంగళూరుకు తీసుకెళ్లి మెరుగైన వైద్య చికిత్సలు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాలిక భవిష్యత్తుపై మేయర్ వసీం, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్‌తో చర్చించామని, ఆమెను విశాఖపట్నంలోని దారుల్ ఉలూం మదరస్సా (ఇంగ్లిష్, అరబిక్ స్కూల్) లో చేర్పించి, విద్యాబుద్ధులు చెప్పిస్తామన్నారు. ఈ అంశంపై ఇప్పటికే అక్కడి ప్రిన్సిపాల్‌తో మాట్లాడినట్లు వివరించారు. మేయర్ వసీం మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉంటూ చదువు పేరుతో బాలికను నమ్మించి, ఇంట్లో పనిచేయించుకోవడమే కాక, చిత్రహింసలకు గురిచేయడం దారుణమన్నారు. ఘటనను ఎస్పీ అన్బురాజన్ సీరియస్‌గా పరిగణిస్తూ ఏపీపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లాబేగ్, నాయకులు వేమల నదీం, మెహరాజ్ పాల్గొన్నారు.

ఏపీపీ భర్త అరెస్ట్

అనంతపురం క్రైం: బాలికపై దాడికి పాల్పడిన కేసులో ఉరవకొండ జేఎఫ్‌సీఎం ఏపీపీ వసంత లక్ష్మి భర్త రమేష్‌ను అనంతపురం మూడో పట్టణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. బాలికను ఇంట్లో పనికి పెట్టుకోవడమే కాక, ఆమెను చిత్రహింసలకు గురి చేశారన్న అభియోగంపై ఇప్పటికే ఏపీపీతో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పరారీలో ఉన్న ఏపీపీ భర్త రమేష్ ఆచూకీని శనివారం గుర్తించి అదుపులోకి తీసుకుని, న్యాయస్థానంలో హాజరు పరిచారు.

పారదర్శకంగా ఏహెచ్‌ఏల నియామకాలు

- 'అనంత'కే అత్యధికంగా 473 పోస్టులు
- పశుశాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్


పశుశాఖ డైరెక్టర్ డాక్టర్ ఆర్.అమరేంద్రకుమార్‌ను కలసిన ఆ శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటేష్

అనంతపురం అగ్రికల్చర్: పశుసంవర్ధక సహాయకులు (అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్స్–ఏహెచ్‌ఏ) పోస్టుల భర్తీలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ ఏపీ డైరెక్టర్ డాక్టర్ ఆర్.అమరేంద్రకుమార్ తెలిపారు. వ్యక్తిగత పనులపై జిల్లాకు వచ్చిన ఆయనను స్థానిక ప్రైవేట్ అతిథి గృహంలో ఆ శాఖ జిల్లా అధికారి డాక్టర్ కె.వెంకటేష్‌తో పాటు పలువురు అధికారులు కలసి వివిధ అంశాలపై చర్చించారు. పశుశాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, వాటి పురోగతి, పాడి రైతులు, కాపర్ల స్థితి గతులు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 1,896 ఏహెచ్‌ఏల పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఇందులో అత్యధికంగా అనంతపురం జిల్లాలో 473 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా డిసెంబర్ 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన కళాశాల నుంచి పశుశాఖ పాలిటెక్నిక్, డెయిరీ టెక్నాలజీ, ఫౌల్ట్రీ ఫారం, ఇంటర్‌మీడియట్ ఒకేషనల్ కోర్సు, బీఎస్సీ డెయిరీ సైన్స్, వెటర్నరీ సైన్స్ తదితర కోర్సులు చేసిన వారు అర్హులన్నారు. డిప్లొమా ఇన్ డెయిరీ ప్రాసెసింగ్ కోర్సు చేసిన గోపాలమిత్రలూ అర్హులేనని పేర్కొన్నారు. పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉద్యోగ ఉపాధి అవకాశాలను నిరుద్యోగ వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శ్రీకాకుళంలోని స్కానింగ్ సెంటర్‌కు నోటీసుల జారీ

అనంతపురం మెడికల్: గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి అనంతపురంలో అనధికారికంగా నిర్వహించిన స్కానింగ్ సెంటర్‌కు పరికరాలను అందజేసిన శ్రీకాకుళంలోని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు డీఎంహెచ్‌ఓ డాక్టర్ భ్రమరాంబదేవి శనివారం నోటీసులు జారీ చేశారు. ఇటీవల అనంతపురంలోని రెవెన్యూ కాలనీలో సునీల్ కుమార్, శ్రావణి అనధికారికంగా స్కానింగ్ సెంటర్ నిర్వహిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. సెంటర్‌లో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ భ్రమరాంబదేవి గుర్తించి, స్కానింగ్ యంత్రాన్ని సీజ్ చేశారు. ఈ క్రమంలో నిందితులపై కోర్టులో పిటీషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ... సదరు ఘటనపై లోతైన దర్యాప్తు చేపట్టింది. స్కానింగ్‌కు వినియోగిస్తున్న యంత్రాన్ని ఎక్కడ నుంచి కొనుగోలు చేశారు. వైద్యులే కొనుగోలు చేసి సునీల్‌కుమార్ ద్వారా స్కానింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారా? లేదా సునీల్‌కుమారే కొనుగోలు చేశాడా? అనే కోణంలో విచారణ వేగవంతంగా సాగుతోంది. ఈ క్రమంలో శ్రీకాకుళంలోని అలకానంద సోను స్కాన్స్ నిర్వాహకుల నుంచి ఆ యంత్రాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడి కావడంతో పూర్తి విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. మొత్తానికి ఈ అడ్డగోలు బాగోతం వెనుక ఉన్న అసలు సూత్రధారులను వెలికి తీసే ప్రయత్నాలను డీఎంహెచ్‌ఓ వేగవంతం చేశారు.

మారనున్న అంగన్‌వాడీల రూపురేఖలు

- ఏపీసీ వరప్రసాదరావు


మాట్లాడుతున్న ఏపీసీ వరప్రసాదరావు

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన అంగన్‌వాడీ నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలు మారనున్నాయని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఏపీసీ) వరప్రసాదరావు, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో 'మన అంగన్‌వాడీ నాడు–నేడు'పై సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 1,031 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, కొళాయి కనెక్షన్లు, పెయింటింగ్, మరమ్మతులు, ఫ్యాన్‌లు, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిధుల వినియోగానికి ఆయా అంగన్ కేంద్రాల పరిధిలోని చిన్నారుల తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కమిటీలపై పర్యవేక్షణకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఫీల్డ్ ఇంజినీర్లు ఉంటారన్నారు. పనులకు సంబంధించిన నిధులు కమిటీ పేరున ఉన్న బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు. ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి మాట్లాడుతూ... ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో 170 అంగన్‌వాడీ కేంద్రాల్లో 510 పనులు గుర్తించినట్లు తెలిపారు. సదస్సులో సూపర్‌వైజర్లు, ఫీల్డ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనల్లో పారదర్శకత పాటించాలి

- సమగ్ర శిక్ష బడ్జెట్ రాష్ట్ర పరిశీలకులు సత్యనారాయణ


అధికారులతో మాట్లాడుతున్న సత్యనారాయణ

అనంతపురం ఎడ్యుకేషన్: పాఠశాల స్థాయి నుంచి ప్రాజెక్ట్ స్థాయి వరకూ రూపొందించనున్న బడ్జెట్ ప్రతిపాదనల్లో పారదర్శకత పాటించాలని సెక్టోరియల్ అధికారులకు సమగ్ర శిక్ష బడ్జెట్ రాష్ట్ర పరిశీలకులు సత్యనారాయణ సూచించారు. శనివారం ఉదయం సమగ్ర శిక్ష ఏపీఓ నారాయణస్వామితో కలసి రాప్తాడు ప్రాథమిక పాఠశాల, మెయిన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాప్తాడు మండల విద్యాధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం బడ్జెట్ రూపకల్పనపై అనంతపురంలోని సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులతో ఆయన సమీక్షించారు. 2024–25, 2025–26 సంవత్సరాలకుగాను జిల్లా బడ్జెట్ ప్రణాళికను సిద్ధం చేసి రాష్ట్రస్థాయికి పంపాలన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ అంశాన్ని తూతూమంత్రంగా తీసుకోవొద్దన్నారు. సమావేశంలో ఏఎంఓ చంద్రశేఖరరెడ్డి, సీఎంఓ గోపాలకృష్ణ, అలెస్కో గోవిందరెడ్డి, జీసీడీఓ మహేశ్వరి, శ్రీసత్యసాయి జిల్లా ఐఈ కోఆర్డినేటర్ ఆనందబాబు, అసిస్టెంట్ ఏఎంఓలు మాధవరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకరిస్తాం

- ఏపీ దేవదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం


కాశీవిశ్వేశ్వరాలయాన్ని పరిశీలిస్తున్న జ్వాలాపురం శ్రీకాంత్, తదితరులు

అనంతపురం కల్చరల్: జిల్లాలోని పురాతన ఆలయాల అభివృద్ధికి జగన్ సర్కార్ పూర్తిగా సహకరిస్తోందని ఏపీ దేవదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ స్పష్టం చేశారు. అనంతపురంలోని మొదటిరోడ్డులో ఉన్న కాశీవిశ్వేశ్వరాలయం పునర్నిర్మాణానికి సంబంధించి చేపట్టాల్సిన పనులను దేవదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ సువర్ణశ్రీనివాస్, కర్నూలు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్, ఏఈ హరిత, ఈఓ రమేష్‌బాబు, ఆలయ పాలక మండలి సభ్యులు వెంకటస్వామి, సురేష్, తిమ్మారెడ్డి, సుబ్రహ్మణ్యంతో కలసి శనివారం ఆయన పరిశీలించారు. రూ. 4 కోట్ల అంచనాతో సర్వశ్రేష్ఠ నిధులు కోరుతూ ఎండోమెంటు కమిషనర్‌కు చేసిన ప్రతిపాదనలపై సానుకూల స్పందన లభించిందన్నారు. ఆలయ గోపురాలు బాగున్నాయని, ముఖమంటపం, సాలహారం పునర్నిర్మాణం అవసరమని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఉత్తర్వులు అందగానే పనులు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త రామసుబ్రహ్మణ్యం, కోఆప్షన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులే వర్సిటీ బ్రాండ్ అంబాసిడర్లు


పూర్వ విద్యార్థులతో జేఎన్‌టీయూ వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్

అనంతపురం: పూర్వ విద్యార్థులే వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని జేఎన్‌టీయూ (ఏ) వీసీ డాక్టర్ జింకా రంగజనార్ధన అన్నారు. జేఎన్‌టీయూ క్యాంపస్ కళాశాలకు చెందిన 1979–83 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. నేటి తరం విద్యార్థుల అభ్యున్నతికి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రెక్టార్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ సి. శశిధర్, ప్రిన్సిపాల్ ఎస్వీ సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు, ప్రొఫెసర్ ఆనందరావు, నారాయణరెడ్డి, టి.త్యాగరాజన్, వెంకటరామయ్య, సత్యనారాయణ, నారాయణరావు, అల్యూమినీ డైరెక్టర్ పి.సుజాత, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణ కాంతి, ప్రొఫెసర్ వి.శంకర్, పాలకమండలి సభ్యులు డాక్టర్ ఎం. రామశేఖర్‌రెడ్డి, అజిత పాల్గొన్నారు.

జనవాక్కు

ఇంటి వద్దనే చికిత్స



కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నేను.. ప్రతిసారీ ఆస్పత్రికి వెళ్లి రావాలంటే ఇబ్బంది పడుతున్నా. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ఇప్పుడు ఇంటి వద్దకే డాక్టరు, నర్సులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇచ్చి వెళ్లారు. ఆ తర్వాత మందులు అయిన విషయం తెలుసుకున్న ఆశ కార్యకర్త మళ్లీ డాక్టర్‌ను పిలుచుకొచ్చి చూపించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ నాకు ఇంటి వద్దనే వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇస్తున్నారు. ఇప్పుడిప్పుడే కాస్త ఆరోగ్యం కుదుటపడుతోంది. పేదల ఆరోగ్యానికి భరోసానిచ్చిన సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు.

– తిమ్మక్క, జంబుగుంపల, కుందుర్పి మండలం

నీడ కల్పించారు



గత 15 ఏళ్లుగా అద్దె ఇంట్లోనే జీవనం సాగించాం. కూలి పనులతో వచ్చే ఆదాయం కుటుంబ పోషణకే సరిపోయేది. ఇంటి అద్దె కట్టాలంటే అప్పులు చేసేవాళ్లం. దీనికి తోడు పిల్లలు చదువులు భారంగా మారాయి. ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత అమ్మ ఒడి పథకంతో పిల్లలను చదివించుకుంటున్నాం. రూ.3 లక్షల విలువ చేసే స్థలమూ దక్కింది. ఆ స్థలంలో ఇల్లు కట్టుకుని ఎంతో సంతోషంగా జీవిస్తున్నాం. సీఎం వైఎస్ జగన్ పాలనలో మా కష్టాలు తీరాయి.

– మద్ది జయశ్రీ, ఉరవకొండ

ఆరోగ్యానికి భరోసా దక్కింది



గత ఐదేళ్లుగా ఒంటి నొప్పులు, బీపీ, షుగర్‌తో బాధపడుతున్నా. అనంతపురం, బళ్లారిలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నా నయం కాలేదు. ప్రతి నెలా చికిత్సకు, మందులకు రూ.వేలల్లో ఖర్చు వస్తోంది. ఆర్థిక స్తోమత లేక ఆస్పత్రులకు పోవడం మానేద్దామనుకుంటున్న తరుణంలోనే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడికెళ్లి చూపించుకున్నా. వైద్య పరీక్ష చేసిన డాక్టర్లు నన్ను అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రికి పంపి గుండె, కిడ్నీ, షుగర్, బీపీ తదితర వైద్య పరీక్షలు చేయించారు. ఉచితంగా మందులూ ఇచ్చారు. ఇంత కాలానికి జగన్ ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి భరోసా దక్కడం ఎంతో ఆనందంగా ఉంది.

– ముల్లా ఇస్మాయిల్, ఉరవకొండ

జగనన్నకు ఎవరూ సాటిరారు



రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత మాలాంటి పేదల జీవితాల్లో వెలుగులు నిండాయి. నా కుమార్తె ప్రస్తుతం అనంతపురంలో బీఎస్సీ నర్సింగ్ రెండో సంవత్సరం చదువుతోందంటే దానికి కారణం ఆయనే. జగనన్న దీవెన పథకాలతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆమె చదువులు కొనసాగుతున్నాయి. నాకూ పింఛన్ వస్తోంది. ప్రతి నెలా 1వ తేదీనే వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ సొమ్ము ఇస్తున్నాడు. ఇటీవల మా ఊళ్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మా కుటుంబసభ్యులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు. ప్రజలకు ఇంతకన్నా మేలు చేసే వాళ్లెవరూ రారు. పదికాలాల పాటు వైఎస్ జగనే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నా.

– అబ్దుల్ రహిమాన్, వజ్రకరూరు

చిరుతల దాడిలో దూడ, జీవాలు మృతి

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని వేర్వేరు గ్రామాల్లో శుక్రవారం రాత్రి చిరుతలు హల్‌చల్ చేశాయి. జీవాలు, లేగదూడను చంపి తినేశాయి. గ్రామస్తులు తెలిపిన మేరకు... దురదకుంట గ్రామానికి చెందిన రైతు వెంకటేశులు.. శుక్రవారం రాత్రి తన ఇంటి ఆవరణలో కట్టేసి లేగదూడను అర్ధరాత్రి దాటిన ఓ చిరుత చంపి తినింది. అలాగే ఈస్ట్ కోడిపల్లి రైతు వెంకటేశు ఇంటి ఆవరణలో ఉన్న దొడ్డిలో కట్టేసిన మేక, గొర్రె ఓ చిరుత దాడి చేయడంతో జీవాలు మృతిచెందాయి.

వేధింపుల కేసు నమోదు

యాడికి: అదనపు కట్నం కోసం వివాహితను వేధించిన కేసులో ఆమె భర్త, అత్తపై యాడికి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలను ఎస్‌ఐ గురుప్రసాదరెడ్డి వెల్లడించారు. యాడికికి చెందిన మల్లేశ్వరికి 2011లో కర్నూలు జిల్లా కోడుమూరుకు చెందిన వెంకటేశ్వర్‌తో వివాహమైంది. పెళ్లి సమయంలో కట్న కానుకల కింద ఏడున్నర తులాల బంగారు నగలు, రూ.1.90లక్షల నగదును మల్లేశ్వరి తల్లిదండ్రులు ఇచ్చారు. గత ఏడాదిగా తనకు అదనపు కట్నం కావాలంటూ వెంకటేశ్వర్‌తోపాటు అతని తల్లి వేధింపులకు గురి చేస్తుండడంతో విసుగు చెందిన మల్లేశ్వరి శనివారం యాడికి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

బొలెరో కిందపడి చిన్నారి మృతి

గార్లదిన్నె: బొలెరో వాహనం కింద పడి ఓ చిన్నారి మృతి చెందింది. వివరాలు.. గార్లదిన్నెకు చెందిన బాలాజీ, భారతి దంపతుల కుమార్తె దాక్షాయణి (3) శనివారం ఉదయం ఇంటి ముంగిట ఆడుకుంటోంది. అదే సమయంలో బాలిక చిన్నాన్న రంగనాయకులు చిన్నారిని గమనించకుండా తన బొలెరో పికప్ వాహనాన్ని రివర్స్ చేశాడు. దీంతో చిన్నారి వాహనం కిందపడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలికను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలిక మృతి చెందినట్లు నిర్ధారించారు. చిన్నారి మృతితో కుటుంబసభ్యుల రోదనకు అంతులేకుండా పోయింది.



బహిరంగ వేలం నోటీసు

తేది : 08-12-2023వ తేదిన ఉ॥ 11-00 గం॥లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో నిరుపయోగమున ఉన్న రిపేరుకు పనికి రాని శీతలీకరణ యంత్ర సామాగ్రిని ఉన్నది ఉన్నట్లుగా బహిరంగ వేలము వేయుటకు నిర్ణయించడమైనది. తేది : 27-11-2023వ తేది నుండి ఉ॥ 10-00 ల నుండి సా॥ 5-00 గం॥ల వరకు దరఖాస్తు మరియు షెడ్యూల్ ఇవ్వబడును.

సదరు వేలం పాటలో పాల్గొను వారు రూ॥ 100/-లు చెల్లించి దరఖాస్తు మరియు షెడ్యూల్ పొందగలరు.

పైన తెలిపిన తేదిన వేలం వేయుటకు నిలుపుదల చేయుటకును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వారికి అధికారం కలదు అని ఇందుమూలంగా తెలియజేయడం అయినది.

ఇట్లు : జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి, అనంతపురము.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

SPOT ADMISSIONS

■ B.Sc. (Nursing), B-ఫార్మసీ, ఫార్మా-D, కోర్సులకి తక్కువ ఫీజుతో Management సీట్స్ (స్పాట్ అడ్మిషన్) కోసం. సంప్ర : జి. మురళి, 9030661651, ATP. [A-2762]

EDUCATION

■ ONE SITTING ALL COURSES: DIPLOMA VETERINARY ANIMAL HUSBANDRY. CONTACT: 89192 13858. [L-798942]

■ Study in Singapore with Paid Training. No IELTS. Visa in 15 days. Fee after visa. Call: 8801002277. [HA-50254]

■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veternery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont ✆ : 73383 76874. [R-212]

REAL ESTATE

స్థలం అమ్మబడును

■ ATP టౌన్, KLD రోడ్డు, ద్వారకా విల్లాస్ వెనుక, రాచానపల్లి S.No. 144, తిరుమల నగర్ 4 సెంట్ల (ఉద 30 x తూప 58) పడమర ఫేస్ స్థలం అమ్మబడును. సెల్ : 6281267589. [A-1184]

PLOT FOR SALE

■ అనంతపురము RTO ఆఫీస్ సమీపంలో 40X60 అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. సంప్ర : 9848424202, 9705779991 [A-2758]

■ అనంతపురము తపోవనం 73X32 కొలతలు గల 5.36 సెంట్లు పడమర ఫేస్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర : సెల్ : 9440851905 [A-1387]

■ అనంతపురము–కళ్యాణదుర్గం రోడ్, కురుగుంట సమీపంలో 3 సెంట్ల ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు కేవలం ₹ 2 లక్షలు మాత్రమే. ఆసక్తి గలవారు సంప్రదించండి : సెల్ : 9848424202 [A-784470]

NEW HOUSE FOR SALE

■ ATP, KLD రోడ్ దగ్గర్లో, బాలాజీ విల్లాస్ ఎంట్రెన్స్ ఎదురుగా 2.75 సెంట్లు గల డబుల్ బెడ్ రూమ్, కార్ పార్కింగ్, విత్ బోర్, తూర్పు ఫేస్ కొత్త ఇల్లు అమ్మబడును. 9494434244. [A-1332]

HOUSE FOR SALE

■ House with 5.65 cents and Opp House with 4.5 cents in sub Lanes, Oppo to Sanjeeva Reddy Bungalow Laxmi nagar/ Kovurnagar. Only Direct buyers Please Contact: 8885050700 [HA-1191]

RENT (or) SALE

■ అనంతపురం, సిండికేట్ నగర్, రూట్స్ పబ్లిక్ స్కూల్ సమీపంలో 30 సెంట్లు స్థలం + ఒక షెడ్డు రెంట్‌కి లేదా అమ్మకానికి కలదు. సంప్ర : 9177266885, 9177964469. [A-1371]

BUILDING FOR RENT

■ G+2 Newly constructed building available for Rent - suitable for Commercial & Residential. @ HLC Colony. ATP. Ph: 9606271002. [A-2765]

1BHK FLAT FOR RENT

■ అనంతపురం లోని సంగమేష్ నగర్ బృహస్పతి స్కూల్ ప్రక్కన Apartment లో First floor నందు 1 BHK ఫ్లాట్ రెంట్ కి కలదు.Cont:9618482650,9959803515. [A-1382]

SERVICES

ఫ్రాంఛైజీ అవకాశం

■ ఐ మిత్ర ఆప్టికల్స్ ఫ్రాంఛైజీ. 45 సం॥లోపు నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశం. (1.5 లక్షల పరికరాలు + ట్రైనింగ్ + కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్ ఫ్రీగా ఇవ్వబడును) ఫీజు : 38 వేలు. సెల్ : 8008828884, ATP. [A-784468]

HOME CARE

■ Surakshana Home Care Services, Reg No. 1053, Req Aayas & Care Takers Full Time. 24 Hours Required, Contact: 7075372553 [H-788158]

WANTED DEALERS

■ A Leading and Fast Growing Home Automation Smart Switches Manufacturing Company Appointing "Distributors" all across Krishna District and Rayalaseema Region. Low Investment and High Profit Returns. ✆ 91331 49888 / 79937 75414 / 86888 05414, www.dveautomation.in [B-2386]

BUSINESS OFFER

■ 100% Safe & Secure - విజయవంతమైన ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా నెలకు 20వేలు నుండి 50వేలు సంపాదించుకునే అవకాశం.Ph: 8099111616 [WB-37067]

WANTED

■ Wanted Qualified Telugu, Maths, Physical Science Teachers to Teach VI to X in Little Flower English Medium School, Anantapur. Cell: 9949083624. [A-2764]

■ ప్రముఖ బ్యాటరీల లూమినాస్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ (లేడీస్) హెల్పర్స్ మరియు డ్రైవర్స్ కావలెను. సంప్ర: 7981121926, 8074453532, 9989988063. [C-777435]

■ Required Teachers for Nursery to 5th class. Higher Maths and Science. Encouraging salaries. Food free. Call: 9110557746. [A-2763]

■ అనంతపురము నందు Construction ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన Supervisor మరియు ఆఫీస్ బాయ్ కావలెను. 9392742864. [A-784469]

■ ATP టౌన్, హోటల్‌లో పనిచేయుటకు మాస్టర్‌లు కావలెను. & క్యాషియర్స్ గా లేడీస్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూము, వసతి కలదు. సెల్: 9441143515. [A-1366]

■ మా ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ టెలి కాలర్స్ కావలెను.Q:10th, జీతం:7000 to 15000 + ఇన్సెంటివ్స్. Cont:Cell:9133223529. [A-1364]

■ అనంతపూర్ మరియు ధర్మవరం నందు గల MNC కంపెనీలో Work చేయడానికి బాయ్స్ / గర్ల్స్, కావలెను. Cont:6281792344, ATP. [A-1363]

■ ATP టౌన్, NTR మార్గ్, భవానీ నగర్‌లో గల ANR పాలిమర్స్‌కు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 3 & 4 వీలర్ డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత. జీతం : 12–20 వేలు. 9985960006. [A-784461]

■ ATP ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2నెలలు ఉచిత ట్రైనింగ్ తో పాటు మంచి జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర:8143256813. [A-1359]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221881]

■ మీ గ్రామం/మీ మండలంలోనే ఉంటూ My V3 Ads కంపెనిలో వర్క్ చేయడానికి Male/Female కావలెను. సంప్రదించండి. జి.మురళి. 9030661651 [G-1404]

■ Wanted Female Admin or Tele caller(F), Qlf: Any Degree, Age : 22 to 25Y. Salary: 10 to 15K + Incentives. Contact: 70930 99919. [N-11583]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221923]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

■ అన్ని మండలాలలో PAMPHLETS పంచడానికి బాయ్స్ కావలెను. డైలీ అమౌంట్ ఇవ్వబడును. సంప్ర : జి. మురళి, 8121661651, ATP [A-2766]

■ ATP లోని ప్రముఖ రఘువీరా టవర్స్ నందు పనిచేయుటకు స్వీపర్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. సంప్ర : సెల్ : 6281181063 [A-1389]

■ PYTHON FACULTY WANTED: PYTHON FACULTY 1 to 3 years experience, Salary: ₹ 40,000 P.M. with TA & DA, Lodging & Boarding. # Sai Institution, ATP, Ph: 9059723829. [A-784467]

■ చాక్లెట్ డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు SALES MAN కావలెను. FMCG నందు 1 సంవత్సరము అనుభవం తప్పనిసరిగా ఉండాలి. Salary : 12,000 + TA + DA, సంప్ర : 7075307450, 9491890017. [A-2755]

■ ప్రముఖ BELL INFRA PROJECT కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఖచ్చితమైన ప్రారంభ జీతం : 15,000/- టీమ్‌తో సహా వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత. సెల్ : 9989452444. [A-1390]

■ అనంతపురం లోకల్‌లో జాబ్ చేయుటకు 10th to PG అర్హత గల నిరుద్యోగ యువతీ యువకులకు క్రెడిట్ కార్డు సంబంధించి బ్యాంకులో జాబ్స్ కలవు. అన్ని ప్రైవేట్ జాబ్స్ కోసం వెంటనే సంప్ర : తేజ ప్లేస్‌మెంట్ వారి ఆధ్వర్యంలో స్పాట్ జాయినింగ్ చేయబడును. సెల్ : 9441185663,9441977101 [A-1372]

■ WANTED MARKETING STAFF For Reputed CBSE Montessori Elite Academy. Positions : Senior Admission Managers (Male / Female) (2 positions) Admission Manager Counsellors: (Female 2 positions) Telecallers:4 position only Female Come along with updated resume or call @ 9618877726. [A-784464]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



బుక్కచర్లలో సంక్షేమ లబ్ధి బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి(రాప్తాడు): సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాప్తాడు మండలంలోని అయ్యవారిపల్లి, బుక్కచర్ల గ్రామాల్లో శనివారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాప్తాడు నుంచి అయ్యవారిపల్లి, బుక్కచర్ల మీదుగా తోపుదుర్తికి వెళ్లేందుకు రూ.2,4 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి, పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా అందేలా చేశారన్నారు. దీన్ని ఆదర్శంగా తీసుకొని తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో వీటిని తీసుకొని రావాలని అక్కడి ప్రజాప్రతినిధులు భావిస్తున్నారన్నారు. వీటితో పాటు నాడు– నేడు పనుల ద్వారా ప్రభుత్వ బడులను రూపురేఖలను మార్చి విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. స్థానిక ప్రసన్నాయపల్లి పంచాయతీలో ఆరువేల మంది ఓటర్లు ఉంటే వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారికి రూ.75 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలంటున్నారు:
నాటి రాజన్న పాలనకు ఆదర్శంగా తీసుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే తిరిగి సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తెలిపారు. గత టీడీపీ పాలనలో ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల దగ్గరకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇక రాప్తాడు నియోజక వర్గంలో పథకాలు రావాలంటే పరిటాల కుటుంబ సభ్యుల దగ్గకు వెళ్లి దండాలు పెట్టి, టీడీపీ పార్టీ కండువాలు వేసుకోవాల్సిందేనన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతా ఎవరి వద్దకు వెళ్లకుండా పథకాలన్నీ ప్రజల ఇళ్ల వద్దకే వెళ్తున్నాయన్నారు. దీంతో రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన లాంటి పార్టీలు ఎన్ని కలిసి పోటీ చేసినా వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఆపలేరన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ సాల్మన్, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, ఎంపీటీసీ సుజాత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, ఎన్నికల కమిటీ ఇన్‌చార్జ్ చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎస్సీ, బీసీ సెల్ కన్వీనర్లు నారాయణస్వామి, ఆది, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం
ఆత్మకూరు: ఏ ప్రభుత్వంలోనూ, ఎన్నడూ జరగని అభివృద్ధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతోందని, అన్ని వర్గాలకూ సమన్యాయం చేస్తున్న వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపిద్దామని ఎంపీపీ హేమలత, జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరులో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ వద్దుడల్లి నరసింహారెడ్డి, కన్వీనర్ లక్ష్మీనరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకట్రాముడు, బిల్లే ముత్యాలన్న, అంజి, నాగరాజు, చెన్నారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌనగిరి క్షేత్రంలో కలెక్టర్ పూజలు



హనుమాన్ చిత్ర పటాన్ని అందుకుంటున్న కలెక్టర్ గౌతమి

కనగానపల్లి(రాప్తాడు): రాప్తాడు మండలం హంపాపురం సమీపంలోని మౌనగిరి క్షేత్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ గౌతమి సందర్శించారు. ఈ సందర్భంగా మౌనగిరి హనుమాన్ ఆలయ వార్షికోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్‌కు ఆలయ వ్యవస్థాపకులు ఈశ్వరయ్యస్వామి హనుమాన్ చిత్ర పటాన్ని బహూకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ మధు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు రుద్ర సహిత సర్ప శాంతి హవనం
ఆత్మకూరు: పంపనూరు సర్పరూప సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సర్పభూషణ రుద్ర సహిత సర్ప శాంతి హవనం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ అక్కిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం తెలిపారు. పంచామృతాభిషేకాలు, రాహుకేతు హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

నెట్టికంటుడి సన్నిధిలో ఎంపీ గోరంట్ల మాధవ్



ఎంపీ మాధవ్ దంపతులకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ దంపతులు కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని శనివారం దర్శించుకున్నారు. ఉదయాన్నే ఆలయానికి చేరుకున్న మాధవ్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు ఆలయంలో స్వామికి అభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

బాలికకు పరామర్శ



సర్వజనాస్పత్రిలో బాధిత బాలికను పరామర్శిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ గిరిజమ్మ

అనంతపురం కార్పొరేషన్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను జెడ్పీచైర్ పర్సన్ బోయ గిరిజమ్మ శనివారం పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, ప్రొఫెసర్ డాక్టర్ వైద్యనాథ్‌తో ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం బాలిక, ఆమె తల్లితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు



ఆత్మకూరులో మానవహారం ఏర్పాటు చేసిన మహిళలు

ఆత్మకూరు: మహిళల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చాయని ఆర్డీటీ ప్రతినిధులు తెలిపారు. శనివారం ఆత్మకూరులో అంతర్జాతీయ స్త్రీ నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆత్మకూరు సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్



అధ్యాపకుడు డీసీ సూగప్ప

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతిశాస్త్ర అధ్యాపకుడు డీసీ సూగప్పకు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది.ఈయన ప్రొఫెసర్ బీవీ రాఘవులు పర్యవేక్షణలో 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్-2009- ఏ స్టడీ ఆఫ్ ప్రైమరీ ఎడ్యుకేషన్ అనంతపురం జిల్లా' అనే అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ రావడంపై డీసీ సూగప్పకు తోటి అధ్యాపకులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.

ఓటరు తుది జాబితాపై కసరత్తు



మాట్లాడుతున్న కమిషనర్ భాగ్యలక్ష్మి

అనంతపురం కార్పొరేషన్: నగర ఓటరు తుది జాబితాను సిద్ధం చేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు కసరత్తు ప్రారంభించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో తహసీల్దార్ బాలకిషన్, కమిషనర్ భాగ్యలక్ష్మి, అదనపు కమిషనర్ రమణారెడ్డి బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు నమోదు, సవరణ, తొలగింపు, అడ్రస్ మార్పు తదితర వాటిపై బీఎల్ఓ, సూపర్‌వైజర్లకు తెలియజేశారు.

ధాబాలపై పోలీసుల దాడి



ధాబాలపై దాడులు చేస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం: నిబంధనలకు విరుద్ధంగా మద్యం అనుమతి ఇస్తున్న దాబాలపై వన్‌టౌన్ పోలీసులు శనివారం మెరుపుదాడి చేశారు. ఏకకాలంలో నాలుగు బృందాలుగా విడిపోయి ధాబాలపై దాడి చేశారు. మద్యం తాగుతున్న వారిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. ధాబా యజమానులను స్టేషన్లకు పిలిపించారు. పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శివారు ప్రాంతాల్లో మద్యం తాగేందుకు చాలా మంది యువత, మద్యంప్రియులు అడ్డాలు ఏర్పాటు చేసుకున్నారని సీఐ రెడ్డెప్ప తెలిపారు.

నగరపాలక సంస్థ ఎస్‌ఈగా రామమోహన్ రెడ్డి



ఎస్‌ఈని కలిసిన ఈఈలు, డీఈలు

అనంతపురం కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎస్‌ఈగా రామమోహన్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ భాగ్యలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. పబ్లిక్ హెల్త్ సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉన్న ఈయన్ను నగరపాలక సంస్థ ఎస్‌ఈ ఫుల్ అడిషినల్ చార్జ్ (ఎఫ్ఏసీ)గా నియమిస్తూ..ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్‌ఈ రామమోహన్‌రెడ్డికి ఈఈ సూర్యనారాయణ, డీఈలు చంద్రశేఖర్, దాక్షయని, సుభాష్, రవీంద్ర, శేఖర్, ఏఈ బాబావలి తదితరులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

సురక్షిత ప్రయాణమే ఆర్టీసీ లక్ష్యం

• జిల్లా ప్రజా రవాణాఅధికారి సుమంత్



మాట్లాడుతున్న జిల్లా ప్రజా రవాణా అధికారి సుమంత్ ఆర్ ఆదోని

అనంతపురం సెంట్రల్: సురక్షిత ప్రయాణమే ఆర్టీసీ లక్ష్యమని ప్రజా రవాణా అధికారి సుమంత్ ఆర్ ఆదోని పేర్కొన్నారు. శనివారం ఆయన చాంబర్‌లో జిల్లాలోని డిపో మేనేజర్లు, ట్రాఫిక్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ప్రజా రవాణా అధికారి మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సమయ వేళల్లో మార్పులు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు బస్సులను కండీషన్‌లో ఉంచాలన్నారు. కార్గో ద్వారా సరుకు డెలివరీ వేగవంతంగా జరగాలని, డోర్‌డెలివరీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం రమేష్ బాబు, డిప్యూటీ సీఎం మోహన్‌కుమార్, డిపో మేనేజర్లు నాగభూపాల్, శంకర్, రామచంద్ర, సురేష్ కుమార్, నారాయణస్వామి, ట్రాఫిక్ ఇన్‌చార్జిలు రమణమ్మ, ప్రసాద్, ఎస్‌టీఐ నాగార్జున, ఏఎంఎఫ్ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌పీ ప్యానెల్ బోర్డుపై బాలు విసిరిన విద్యార్థి

= చితకబాదిన హెచ్‌ఎం



విద్యార్థి మహమ్మద్ వీపుపై పడిన వాతలు

అనంతపురం ఎడ్యుకేషన్/అనంతపురం క్రైం: రూ.లక్షలు విలువజేసే ఐఎఫ్‌పీ ప్యానెల్ బోర్డుపై బాలు విసిరిన విద్యార్థిని హెచ్‌ఎం చితకబాదిన ఘటన నగరంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. డిజిటల్ విద్య అమలులో భాగంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఐఎఫ్‌పీ ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేసింది. పొట్టి శ్రీరాములు పాఠశాల గదిలో తోటి విద్యార్థులతో ఆడుకుంటున్న మహమ్మద్ అనే విద్యార్థి ప్యానెల్ బోర్డుపై బాలు విసిరాడు. హెచ్‌ఎం వెంకటేశులు తరగతి గదికి వెళ్లి విద్యార్థులను ఆరాతీయగా తోటి విద్యార్థులు మహమ్మద్ బాలు బోర్డుపై విసిరాడని చెప్పగా.. రూ.లక్షలు వెచ్చించి బోర్డు ఏర్పాటు చేస్తే బోర్డుపై బాలు విసురుతావా అని హెచ్‌ఎం సదరు విద్యార్థిని బెత్తంతో చితకబాదాడు. విద్యార్థి శరీరంపై వాతలు పడ్డాయి. ఈ ఘటనపై హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థి నిర్లక్ష్యంగానే బాలు ఐఎఫ్‌పీ ప్యానెల్ బోర్డు పైకి విసిరాడన్నారు. మిగతా విద్యార్థులకు భయం ఉండాలనే ఉద్దేశంతో బెత్తంతో కొట్టానని, అయితే వాతలు పడతాయనుకోలేదన్నారు.

హెచ్‌ఎంపై విద్యార్థి తల్లి ఫిర్యాదు..
హెచ్‌ఎం వెంకటేశులుపై విద్యార్థి తల్లి మున్ని త్రీటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. బాధిత విద్యార్థి తల్లి మున్ని ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ ధరణీకిశోర్ తెలిపారు.

నేడు 'పేదల న్యాయమూర్తి కిష్టప్ప' పుస్తకావిష్కరణ



అనంతపురం ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యుడు, జిల్లా విశ్రాంత న్యాయమూర్తి అయిన మారెక్కగారి కిష్టప్ప.. ప్రస్థానంతోపాటు జీవిత చరిత్రపై 'లీగల్ సర్వీసెస్ రైట్స్ ప్రొటెక్షన్' ఆధ్వర్యంలో 'పేదల న్యాయమూర్తి కిష్టప్ప' పేరుతో పుస్తకాన్ని రూపొందించారు. ఆదివారం జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఆవిష్కరించనున్నారు. ఆంధ్రా భవన్‌లోని గురజాడ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఆంధ్రా భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్‌అగర్వాల్, ఏపీ బీసీ కమిషన్ సభ్యులు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ఢిల్లీ తెలుగు అకాడమీ ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్‌రావు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కిష్టప్పకు న్యాయసేవా రత్న అవార్డు అందజేయనున్నట్లు లీగల్ సర్వీసెస్, రైట్స్ ప్రొటెక్షన్ అధ్యక్షుడు తిప్పినేని రామదాసప్పనాయుడు తెలిపారు. 'చట్టాలు – అందరి చట్టాలు' అనే అంశంపై చర్చా వేదికతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'లా' నేస్తం దేశ వ్యాప్తంగా అమలు కోసం ప్రతిపాదించనున్నారు.

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి వేడుకలు

అనంతపురం కల్చరల్: నగరంలోని పలు ఆలయాల్లో కార్తీకమాసంలో వచ్చిన పవిత్ర శనిత్రయోదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. బెంగళూరు రోడ్డులోని శివకోటి, శివబాలయోగి ఆశ్రమం, మొదటిరోడ్డు కాశీ విశ్వేశ్వరాలయం, పాతూరు విరూపాక్షేశ్వరాలయం, మారుతీనగర్ కోదండ రామాలయం, హెచ్చెల్సీ కాలనీలోని మంజునాథ ఆలయం తదితర చోట్ల నవగ్రహ హోమాలు, శనీశ్వరుడికి పెద్ద ఎత్తున తైలాభిషేకాలు జరిగాయి. మహాశివుడికి రుద్రాభిషేకాలు, నవగ్రహాలకు దోష నివారణ పూజలు నిర్వహించారు.

ఇంటి వద్దనే వైద్యసేవలు



ఆత్మకూరులో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఆత్మకూరు: ఇళ్లవద్దనే వైద్యసేవలు అందించేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో ఆరోగ్యం బాగోలేకపోతే పట్టణాలు, మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. అలాంటి ఇబ్బందుల్లేకుండా వైద్యసిబ్బంది, డాక్టర్లనే ఇళ్ల వద్దకు పంపి వైద్య సేవలు అందించేలా చేశారు. శనివారం ఆత్మకూరులో పోతప్ప కట్ట వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సిబ్బంది స్థానికులకు వైద్యసేవలు అందించారు. బీపీ, షుగర్, జ్వరం, ఇతర చిన్న జబ్బులకు వైద్యపరీక్షలు చేసి, మందులు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అలివేలమ్మ, ప్రీతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వృత్తి విద్య నైపుణ్యతపై అవగాహన



ఇండస్ట్రియల్ శిక్షణకు టీటీడీసీకి వెళ్లిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

కనగానపల్లి(రాప్తాడు): రాప్తాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యంపై అవగాహన కల్పించారు. శనివారం పాఠశాలలోని 9, 10, ఇంటర్ విద్యార్థులను అనంతపురం సమీపంలోని ఇండస్ట్రియల్ శిక్షణ కేంద్రం టీటీడీసీ వద్దకు తీసుకెళ్లారు. వృత్తి విద్య – నైపుణ్యం, భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, ఉపాధ్యాయులు దాదాఖలందర్, రఘు, రాణి పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



మాట్లాడుతున్న జేఎన్‌టీయూ అనంతపురం వీసీ జింకా రంగజనార్దన

అనంతపురం: ఉద్యోగం చేయడం కంటే పది మందికి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జేఎన్‌టీయూ అనంతపురం వీసీ జింకా రంగజనార్దన అన్నారు. శనివారం జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో జాతీయ సదస్సు (పిక్సెల్ –2కే23) నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో నూతన మాడ్యుల్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అరుణ కాంతి, సదస్సు కన్వీనర్, విభాగాధిపతి డాక్టర్ కేఎఫ్ భారతి, కోకోఆర్డినేట్ ప్రొఫెసర్ ఏపీ. శివకుమార్ , వర్సిటీ డైరెక్టర్లు ప్రొఫెసర్ బి.ఈశ్వర్ రెడ్డి, ప్రొఫెసర్ సి.శోభాబిందు, ప్రొఫెసర్ ఏ. సురేష్ బాబు , ప్రొఫెసర్ జీవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణనీయమైన న్యాక్ గ్రేడింగ్ సాధనకు కృషి చేయండి



కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ జింకా రంగజనార్దన

అనంతపురం: 'తొలిసారిగా న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) గ్రేడింగ్‌కు జేఎన్‌టీయూ (అనంతపురం) వెళుతోంది. ఈ పరిస్థితుల్లో గణనీయమైన న్యాక్ గ్రేడింగ్ దక్కించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి' అని ఆ వర్సిటీ వీసీ డాక్టర్ జింకా రంగజనార్దన పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూ (అనంతపురం)లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో 'మైక్రో లెవల్ యాక్షన్ ప్లాన్ ఫర్ న్యాక్ పీర్ టీం విజిట్ టు జేఎన్‌టీయూ' అంశంపై ఒక్క రోజు సెమినార్ శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ.. న్యాక్ గుర్తింపుతో వర్సిటీ ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. న్యాక్‌లోని వివిధ క్రైటీరియాలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన అన్నా యూనివర్సిటీ ఎమిరిట్స్ ప్రొఫెసర్ టి.త్యాగరాజన్ మాట్లాడుతూ.. వివిధ క్రైటీరియాలో స్కోరు ఎలా రాబట్టాలో వివరించారు. రెక్టార్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ సి. శశిధర్, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్వీ సత్యనారాయణ, డైరెక్టర్ బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళ సమస్యపై స్పందించిన ఎస్పీ

అనంతపురం క్రైం: అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ వద్ద న్యాయం కోసం ఓ మహిళ బైఠాయించినట్లు సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందించారు. బాధితురాలి భర్తకు కౌన్సెలింగ్ ఇచ్చి, దంపతులను రాజీ చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మహిళ భర్తను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చినా ససేమిరా అనడంతో శనివారం సఖీ సెంటర్‌కు పిలిపించారు. భర్తతో కలిసి జీవించేందుకు ఆమె ససేమిరా అనడంతో సఖీ సెంటర్‌లో ఆశ్రయం కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. ఆమె భర్తపైనా పోలీసులు కేసు నమోదు చేశారు.

వైఎస్ జగన్‌తోనే మహిళా సాధికారత



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంబటిరాయుడు, తదితరులు

అనంతపురం: ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మహిళా సాధికారత సాధించారని ప్రముఖ మాజీ భారత క్రికెటర్ అంబటి రాయుడు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని అంబటి రాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించారు. గ్రంథాలయంలోని సదుపాయాలు, పుస్తకాల లభ్యత, పాఠకులకు కల్పించిన వసతులు చూసి ఆనందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం ఉమాదేవి కృషిపై ప్రశంసించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంబటి రాయుడును మేయర్ వసీం సలీం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఎల్ఎం మోహన్ రెడ్డి, బాలనరసింహా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

సందడిగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు



ప్రసంగిస్తున్న పాస్టర్ సంపత్ విజయ్‌కుమార్



చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

అనంతపురం కల్చరల్: నగరంలో నెలరోజుల పాటు సాగే క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని ఎస్ఐయూ చర్చిలో పాస్టర్ సంపత్‌కుమార్, సీఎస్ఐ చర్చిలో రెవరెండ్ బెన్‌హర్‌బాబు వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెలరోజుల పాటు వేర్వేరు ప్రాంతాల్లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయన్నారు. స్థానిక హెర్మోన్ చర్చిలో జరిగిన వేడుకల్లో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కరరెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ రిజ్వాన్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మైనార్టీ నాయకులు సైపుల్లాబేగ్, నదీం ఆత్మీయ అతిథులుగా హాజరై, చర్చి సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నగర శివారులోని కళాకారుల కాలనీ రెమో చర్చిలో పాస్టర్ మనుష్యే నేతృత్వంలో ప్రీ కిస్మస్ వేడుకలు సంబరంగా జరిగాయి.



వేడుకలకు హాజరైన క్రైస్తవులు

అనంతపురం క్రైం: జిల్లా పోలీసు క్వార్టర్స్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, ఏ.హనుమంతు హాజరయ్యారు. కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మేదర్లను మోసం చేసింది చంద్రబాబే

అనంతపురం కార్పొరేషన్: మేదర కులస్తులను ఎస్సీ జాబితాలోకి చేరుస్తామని 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇచ్చి, అధికారంలోకొచ్చిన తర్వాత మోసం చేశారని మేదర కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని రాఘవేంద్ర అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 24న ఎల్లో మీడియాలో మేదర కులస్తులను ఎస్సీ జాబితాలోకి చేరుస్తామని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మోసం చేశారని తప్పుడు కథనాలు, వీడియోను ప్రదర్శించడాన్ని ఆయన తప్పుపట్టారు. టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడుకు తమ కులస్తులు ఎన్నోమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి బుద్ధిచెబుతామన్నారు. సమావేశంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం శ్రీనివాసులు, మేదర సంఘం నాయకులు కాకర్ల మేదరకృష్ణ, కేఎం మేదర కృష్ణ, శ్రీహరి పాల్గొన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం
ఆత్మకూరు: తోపుదుర్తిలో ఆదివారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసింహులు, యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి శనివారం తెలిపారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరవుతారన్నారు.

సంక్షిప్త సమాచారం

కార్తీక వనభోజనాలకు ఏర్పాట్లు
అనంతపురం టవర్‌క్లాక్: రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 3న నిర్వహించనున్న కార్తీక వనభోజనాల కార్యక్రమ ఏర్పాట్లను బలిజ కులపెద్దలు శనివారం పరిశీలించారు. రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ సోములదొడ్డిలోని తడకలేరు అశ్వత్థ నారాయణ వనం పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ యువజన విభాగం అధ్యక్షుడు రమేష్, పున్నం విజయభాస్కర్, రవికాంత్ రమణ, బళ్లారి వెంకట్రాముడు, లీగల్ సెల్ ఆది, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం అంచనాలు పూర్తి చేయండి
అనంతపురం అగ్రికల్చర్: ఖరీఫ్‌లోని పంట నష్టం అంచనాలు రెండు రోజుల్లో పూర్తి చేయాలని అనంతపురం డివిజన్ ఏడీఏ రవి ఆదేశించారు. శనివారం స్థానిక డివిజన్ కార్యాలయంలో ఆరు మండలాల ఏఈఓలు ఆర్‌బీకే అసిస్టెంట్లతో సమీక్షించారు.

రూరల్ ఏఓగా సాయిలక్ష్మి
అనంతపురం అగ్రికల్చర్: అనంతపురం రూరల్ మండలం ఏఓగా సాయిలక్ష్మి నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఏఓ శశికళ ఈనెల 23 నుంచి ప్రసూతి సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో సాయిలక్ష్మిని ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ ఆశాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం వ్యవసాయ సబ్‌డివిజన్ కార్యాలయంలో టెక్నికల్ ఏఓగా పని చేస్తున్న సాయిలక్ష్మికి బాధ్యతలు అప్పగించారు.

విద్యార్థినికి అభినందన
అనంతపురం ఎడ్యుకేషన్: ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 విభాగం రాష్ట్రస్థాయి త్రైక్వాండో పోటీల్లో బంగారు పతకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్థానిక మినర్వా పాఠశాల విద్యార్థిని కె.తితిక్షను అభినందించారు. శనివారం పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తితిక్ష జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

నేడు కార్తీక జ్వాలాతోరణం
అనంతపురం కల్చరల్: జిల్లాలోని దేవదాయశాఖ పరిధిలోని అత్యంత పురాతన ఆలయాల్లో విరూపాక్షేశ్వరాలయం ఒకటి. మాన్యం కరిగిపోయి ఆలయం చిన్నగా అయిపోయినా భక్తులు నిత్యం పూజలు చేస్తుంటారు. ఆదివారం జ్వాలాతోరణాలు, సామూహిక కేదారేశ్వర వ్రతాలు, కార్తీక దీపోత్సవం జరుగుతాయని ఈఓ బీఆర్ వెంకటేశులు తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనంతపురము డివిజన్
9912220719, 9912220732, 9912220724,
9010223702, 9010567770, 9010588846, 9912220727